

## ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్స్ పండ్లు పంపిణీ చేసిన జిల్లా యువజన నాయకులు మహేందర్

### జెవిఆర్ సొసైటీ డైరెక్టర్ జె వి రాములు కుమార్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14, (ప్రజా కలం)

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం జె వి ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్స్ పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి స్కూల్ టాలెంట్ డైరెక్టర్ సాయిల్ అన్న జిల్లా యువజన నాయకులు పి. మహేందర్ జె వి ఆర్ సొసైటీ డైరెక్టర్ జె వి రాములు కుమార్, చైతన్య సంజయ్ శశాంక్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు చింతల రాఘవేందర్ ముదిరాజ్




హైదరాబాద్, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

హక్కులు కల్పించిన ధీరుడు రాజ్యాంగం రచించిన రక్షకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమ సమాజ స్వాప్నికుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు చింతల రాఘవేందర్ ముదిరాజ్ పూలమాల సినిమాలో అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

## మీర్పేట్ లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఈటీఎఫ్ నాయకులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గోపాల్ నాయక్

### సిఐటియు నాయకులు వి శేఖర్ యాదవ్

బాలాపూర్, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం



మీర్పేట్ చౌరస్తాల సీపీఎం పార్టీ యూటిఎఫ్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటీఎఫ్ నాయకులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గోపాల్ నాయక్ సిఐటియు నాయకులు వి శేఖర్ యాదవ్ దాసరి బాబు మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతదేశ దిశను మార్చి సృష్టించిన సృష్టికర్త స్వాతంత్ర సమరయోధుడు కులాలకు మతాలకు రాజకీయంగా అతీతంగా కులవి వివక్షత వ్యతిరేకంగా పోరాటాలు చేస్తూ మహిళలపై దాడులను కులవ్యక్షతకు వ్యతిరేకంగా ఉ ద్యమాలు చేస్తూ రాజ్యాంగం రచించి స్వేచ్ఛ జీవితాన్ని ప్రజలకు పంచడం జరిగింది కావున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని వాడవాడనా జరుపుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు యాదయ్య చారి, నరసింహ,యుటిఎఫ్ నాయకులు యాదగిరి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి యల్మటి అమరేందర్ రెడ్డి

బాలాపూర్, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బండగపేట్ మున్సిపాలిటీ పరిధిలో



బంగపేట్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమార్ ఆధ్వర్యంలో, బాలాపూర్‌లో గుండే రాఘవేంద్ర నేతృత్వంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి యల్మటి అమరేందర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేడ్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ కార్యదర్శి యల్మటి అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు విజయ్, బాలకృష్ణ, రామస్వామి అంజనేయులు, రాజేష్ ఠాకూర్, గుండే రాఘవేంద్ర, గుండే నాగార్జున, ఎం.సి. శేఖర్, దయానంద్, పవన్ కుమార్, శంకరయ్య, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు అమృత నాయుడు, ఇంద్రా, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించిన తుక్కుగూడ బిజెపి అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్

మహేశ్వరం,ఏప్రిల్ 14,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో న్యూ బస్టాండ్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తుక్కుగూడ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్ పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ రాజమొని రాజు,జపాల భావన సుధాకర్ ఎరుకల శివకుమార్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు గొరిగే దేవేందర్, మున్సిపాలిటీ బిజెపి ఉపాధ్యక్షులు బాదావత్ శ్రీనివాస్ నాయక్, జనరల్ సెక్రెటరీ కృష్ణ గౌడ్,ఎస్సీ మోర్చా అధ్యక్షులు నార్లకంటి బాలరాజ్, రాపర్తి స్వామి, కటికల ఆంజనేయులు, బరిగెల శ్రీధర్,రాకూరు రవి, పాలమాకుల రవి,నార్లకంటి శ్రీకాంత్,రూప చారి,పల్లె జంగయ్య,దొంత్రమోని రాజు, బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.



# చరిత్రలో అంబేద్కర్ నిజమైన అస్తిత్వాన్ని మాయం చేసింది కాంగ్రెస్ పార్టీ

## అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించింది కాంగ్రెస్ పార్టీ

## రాజ్యాంగాన్ని మార్చే శక్తి ఎవరికీ లేదు

## మహేశ్వరం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. చరిత్రలో అంబేద్కర్ గారి నిజమైన అస్తిత్వాన్ని మాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్ గారి ప్రగతిశీల ఆలోచనలు, సంఘంలో సమానత్వం, సర్వస్వ న్యాయాన్ని స్థాపించాలన్న లక్ష్యాలను నెహ్రూ నేతృత్వంలో పనిచేసిన కాంగ్రెస్ పాలకులు రెండుసార్లు బాబాసాహెబ్ ను అలంకరించకుండా అర్థరహిత నిర్ణయాలతో ఆయన ప్రాముఖ్యతను తక్కువ చేశారని, అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ గారిని అవమానించారని గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మార్చే శక్తి ఎవరికీ లేదని అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశంలో అంబేద్కర్ గారి ఆశయాలు సాకారం అవుతున్నాయని, నాడు 1990లో వీపీ సింగ్ గారి ఆధ్వర్యంలో అంబేద్కర్ గారికి భారతరత్న ఇస్తే...నేడు నరేంద్ర మోదీ గారు పార్లమెంటులో అంబేద్కర్ గారి చిత్రపటాన్ని పెట్టించారు, అదేవిధంగా ఢిల్లీ తో పాటు అంబేద్కర్ గారు ఉన్న ఐదు ప్రాంతాలను పంచ తీర్థ పేరుతో అభివృద్ధి చేశారని కొనియాడారు. యువత బాబాసాహెబ్



అంబేద్కర్ గారి ఆలోచనలను తెలుసుకొని సమాజసేవలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోలన్ శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సామ సంజీవరెడ్డి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిత్రం శ్రీనివాస్, కుంటి భాస్కర్, కొంతం సంపత్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, జొరాల ప్రభాకర్, రేసు నరసింహారెడ్డి, జగదీశ్వర్ రాజు, సాయి సంతోష్, సైదులు, పద్మజ, నర్మదా, దేశపాక జగన్, మహేందర్ రెడ్డి, మంగాపతి నాయక్, జి మల్లేష్, రావుల మల్లేష్, జంగారెడ్డి, క్యారగారి అరవింద్, బంగారు రాజ్ కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్, రాజ్ కుమార్, బి శంకర్ రెడ్డి, సింగయ్య, మల్లెల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి రాజేంద్రనగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని విగ్రహానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పూలమాలవేసి జయంతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి ఆ మహనీయుని స్మరించుకుంటూ వారి మాటల్లో వారి అమూల్యమైన ఉపన్యాసం ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు" అనడానికి నిదర్శనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు. న్యాయవాది, ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, సంఘసంస్కర్త మరియు రాజ్యాంగ నిర్మాత డా: బాబా సాహెబ్ అంబేద్కర్ గారు.,. ఈ




సందర్భంగా ఆ మహనీయుని ఆశయాలను స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడుద్దాం. రాజ్యాంగాన్ని సంరక్షించుకుందాం తాడిత పీడిత వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని కొనియాడారు. అదేవిధంగా ప్రపంచ విజ్ఞాన శిఖరం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు 32 డిగ్రీలు కలిగి ఉన్నటువంటి ఏకైక మహోన్నత విజ్ఞాన సర్వస్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు స్వామి గౌడ్,రాజేంద్రనగర్ అంబేద్కర్ జయంతి కమిటీ అధ్యక్షులు,సభ్యులు అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్, చిత్తారి, శ్రీ పచ్చ శ్రీనివాసులు, నోముల రాము యాదవ్,మైసిరెడ్డి అక్కెం రఘు యాదవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## తుక్కుగూడ బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ అంబేద్కర్ 136వ జయంతి సందర్భంగా తుక్కుగూడ బస్టాండ్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు కేఎల్ఆర్. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం వల్లే బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయని కొనియాడారు. ఆ మహనీయుడు రాసిన సంవిధాన్ వల్ల దేశంలో స్వేచ్ఛ, సమానం, సౌభ్రాతృత్వం వెల్లు విరుస్తున్నాయని గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రను బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేస్తోందని కిచ్చెన్నగారు ఆరోపించారు..భీమ్ రావ్ కలలు కన్న దేశం కోసం జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ అగ్రనాయకత్వం భుజానికి ఎత్తుకుందని గుర్తు చేశారు. దేశ విచ్ఛిన్నకర శక్తులు, మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై కాంగ్రెస్ కఠినంగా వ్యవహరిస్తోందని కేఎల్ఆర్ అన్నారు.జైభీమ్ జైభీమ్ అంటూ కేఎల్ఆర్ నినాదించటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సహం వచ్చింది. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ, కందుకూరు, మహేశ్వరం కాంగ్రెస్ నేతల సహా నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.





## పలుచోట్ల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 ,(ప్రజా కలం)

డా. బి. ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గం లో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలుచోట్ల అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా



అయన మాట్లాడుతు భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి. అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటం, రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన సమానత్వం ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆయన చూపిన బాటలో నడుస్తూ, సమాజంలో మరింత న్యాయం, సమానత్వం సాధించడానికి మనమందరం కలిసి కృషి చేద్దాం. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని పిలుపునిచ్చారు.


## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

### భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి

బాలాపూర్, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

భారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ నాయక్ మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి బండ యాదమ్మ యాదవ్,సిపిఐ పార్టీ మండల నాయకులు పిచ్చిరాజు, దేరంగుల శంకరయ్య , జాటోత్ రెడ్యా నాయక్,జంగారెడ్డి, రమావత్ చత్రు నాయక్, జాజాల అంజయ్య , జాటోత్ సోమ్లు నాయక్, ముత్యాలు , స్వామి , దాసరి



రమేష్ దాసరి మల్లేష్ లు పాల్గొన్నారు... ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా భారత రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు దేశ ప్రజలు మొగ్గుచూపుతుంటే ఈ దేశంలో అధికారం చేపట్టిన కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందని రాజ్యాంగాన్ని అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని భారత రాజ్యాంగ రక్షణనే దేశ ప్రజలకు రక్షణ అని భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

దేశంలో శాంతి, అసమానతలు పెట్రేగిపోతున్నాయని ఆర్థిక వనరులని సంపన్నులకు దోచిపెడుతున్నారని పేదవాడు పేదవాడిగా ధనవంతుడు మరింత ధనవంతుడిగా తారతమ్యాలు పెరుగుతున్నాయని ఇటువంటి అసమానతుల సమాజాన్ని పెంచి పోషిస్తుందని అసమానతలు లేని సమ సమాజం కోసం పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు... సిలిండర్ గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## బడుగు బలహీన వర్గల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

### మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు పాల్గొన్న మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మ తమన్ సభావాత్ కృష్ణ నాయక్

### మాజీ జెడ్పిటిసిలు బొక్క జంగారెడ్డి ఏనుగు జంగారెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు కత్తుల వెంకటేష్ కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆధ్వర్యంలోలి



ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ ఉత్సవల కు ముఖ్య అతిథులుగా మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మ తమన్ సభావాత్ కృష్ణ నాయక్. మాజీ జెడ్పిటిసిలు బొక్క జంగారెడ్డి ఏనుగు జంగారెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర సమర యోధులు కుల రహిత రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు బలహీన వర్గల ఆశాజ్యోతి దేశ మాజీ ఉప ప్రధాని దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఆదర్శ నేత గుర్తు చేస్తూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శమంత ప్రభాకర్ రెడ్డి. మండల్ కోఆర్డినేటర్ అఫ్జల్ బేక్,మండల్ యూత్ అధ్యక్షులు సౌండపూ వెంకటేష్ గౌడ్, బిసి సెల్ అధ్యక్షులు సరికొండ జగన్. మండల ఉపాధ్యక్షులు సయ్యద్ అజీజ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంకగళ్ల పుష్ప దర్శన్ కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ప్రశాంత్ కుమార్ అండేకర్ సురేందర్ సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్, సరికొండ పాండు, చిర్ర సాయిలు, పెద్దరామయ్య, ఏగ్గిడి జగదీష్, అనిల్, నవీన్, మండల్ అధ్యక్షులు కృష్ణ, గూడూరు కృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది.



## అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

### మాజీ కౌన్సిలర్ తూర్పు అనిత జయరాజ్

### రావిరాల గ్రామంలో రక్తదాన శిబిరం

మహేశ్వరం, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది అని మాజీ కౌన్సిలర్ తూర్పు అనిత జయరాజ్ అన్నారు. మహేశ్వం మండలం, తుక్కుగూడ మున్సిపాలిటీ లోని రావిరాల గ్రామం



లో ఘనంగా డా బి ఆర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని యంగ్ పవర్,అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ యొక్క రక్తదాన శిబిరం ద్వారా చాలా మంది రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారు. కుల,మత,పార్టీ లకు అతీతంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం ని ఉద్దేశించి మాజీ కౌన్సిలర్ తూర్పు అనిత జయరాజ్ మాట్లాడుతూ రక్తదానం చేసిన వాళ్ళకి అనేక లాభాలు ఉంటాయి. రక్తదానం ద్వారా పోయే ప్రాణాన్ని కూడా మళ్ళీ ప్రాణం పోసినవాళ్ళం అవుతాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆలేటి బాబయ్యా, జెల్లల లక్ష్మయ్య, దానని రాజు,పొట్టోళ్ళ నర్సింహా, కోటగాళ్ళ రాజ్ కుమార్,కిన్నెరా భాస్కర్, కోటగాళ్ళ రంజిత్, ఎం రాజు, భూషణ్ గ్రామం లోని యువజన సంఘాల పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

### అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి బాలాపూర్ సిఐ ఎం సుధాకర్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బోర్ర రవి మాదిగ



బాలాపూర్, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

బాలాపూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం బాలాపూర్ బాబు జగజీవన్ యువజన సంఘం అంబేద్కర్ జయంతి ఉత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి బాలాపూర్ సిఐ ఎం సుధాకర్, ఎస్సై ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బాలాపూర్ ఎక్స్ రోడ్ లో అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా కుల సంఘాల ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బోర్ర రవి మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు మస్కూరి సుధాకర్,మస్కూరు శ్రీశైలం, బాలాపూర్ మండల అధ్యక్షులు పుట్టగల రాము, ప్రధాన కార్యదర్శి తోట్ల శ్రీను, డీకే నరసింహ, ఉపాధ్యక్షులు చింతల చిన్న అధికార ప్రతినిధి వంక ఉపేందర్, వీర్లపల్లి కిష్టయ్య, జనార్ధన్, ముచ్చర్ల ఆనంద్, వెంకటేష్,మహిళా నాయకురాలు జై ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణమే కాంగ్రెస్ లక్ష్యం

### రాజ్యాంగబద్ధంగానే ఎస్సీ వర్గీకరణ

### దళితుడి ఇంట్లో సన్నబియ్యం సహపంక్తి భోజనం చేసిన మహేశ్వరం కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

పేదోడు కూడా కడుపునిండా అన్నం తినేలా సన్నబియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం



ఇస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ మంకాల్ గ్రామంలో దళిత నాయకుడు కప్పల రాజు ఇంట్లో లక్ష్మారెడ్డి సన్నబియ్యం సహపంక్తి భోజనం చేశారు. సమసమాజం నిర్మాణం- సమాన విద్య- సామాజిక న్యాయం అంబేద్కర్ ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి ఆలోచనతోనే సన్నబియ్యం పేదోడికి అందుతుందని కేఎల్ఆర్ అన్నారు. గత పదేళ్లల్లో కనీసం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులు ఏడాదిలోనే రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం ఇస్తుంటే విమర్శలు చేయటం తగదన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే ఆయా ఉపకులాలకు న్యాయం జరుగుతుందన్నారు కిచ్చెన్న ఇవాళ్టి నుంచి ఎస్సీ వర్గీకరణ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత నాయకుడు రాజు ఇంట్లో సహపంక్తి భోజనం చేయటం సంతోషమన్నారు కేఎల్ఆర్ అంతకు ముందు మంకాల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు కిచ్చెన్న సహా కాంగ్రెస్ నేతలు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, మహిళ నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ యువ జన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

### ముఖ్యఅతిథిగా మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి,

బాలాపూర్, ఏప్రిల్ 14, (ప్రజా కలం)

బాబు జగ్జీవన్ రామ్ యువ జన సంఘము ఆధ్వర్యంలో మహానీయుడు ప్రపంచ మేధావి డా. బి. ఆర్. అంబెద్కర్ గారి 134 వ జయంతి కార్యక్రమమునాకు ముఖ్యఅతిథిగా మహేశ్వరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ లక్ష్మీకాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధాకర్ పాల్గొనడం జరిగింది. అంబేద్కర్ కి పూలమాలయ వేసి అంబేద్కర్ అదేవిధంగా ఎమ్మార్పీఎస్ తొలిదశ ఉద్యమకారులకు వారి చేతుల మీదుగా జ్ఞాపిక అందజేసి సన్మానించడం జరిగింది అనంతరం అంబేద్కర్ చేసిన త్యాగం మనం మర్చిపోలేనిదని ఆయన దేశానికి



తినలేని సేవలు చేసి మొదటి న్యాయశాఖ మంత్రిగా పురుషులతోపాటు మహిళలందరూ కూడా సమానంగా వారికి హక్కులు కల్పించిన మహనీయుడని బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని ప్రతి ఒక్కరు కూడా అంబేద్కర్ వారు చూపిన బాట లో నడుస్తూ ఆయన ఆశయ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కమిటీ సభ్యులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు బాలాపూర్ గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు. అనంతరం బి జె ఆర్ సంఘం ఆధ్వర్యంలో బాలాపూర్ నుండి శివాజీ చౌక్ బడంగ్పేట్ బాలాపూర్ ఎక్స్ రోడ్ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాలవేసి ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరు కూడా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ ప్రభాకర్ రెడ్డి నాయకులు వంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, రఘునందన్ చారి కొలను శంకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, చిగురింత పెద్ద నరసింహారెడ్డి బకొప్పుల రాజు గారు గడ్డం వెంకటేష్ బల్ నింగన్ జంగయ్య, తిమ్మని గిరీష్, నీరుడి శ్రీరాములు , బొర్ర రవి, ఎర్ర జగన్ అధ్యక్షులు నరసింగరావు మాజీ అధ్యక్షులు పగడాలో ఉమేష్ ఇబ్రహీం గిరి గురువని నరసింగరావు నీరుడు నాగేష్, గడ్డం రవి గూడూరు నాగార్జున జంగయ్య కిన్నెర అనిల్, క్యారాగారి శ్రీధర్, నిరుడు సురేష్ తిమ్మని రాజకుమార్, తిమ్మని సురేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రీ నగర్ చౌరస్తా లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి

### మీర్పేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి

బాలాపూర్, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని మీర్పేట్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాయత్రీ నగర్ చౌరస్తా లో ఉన్న అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు మీర్పేట్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశ సాధనలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. దళిత బంధు, అంబేద్కర్ సెక్రటేరియట్, ప్రపంచంలో లేనివిధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి చరిత్రలో నిలిచిపోయారని హర్షం వ్యక్తం చేశారు. దేశంలోని ప్రజలందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మీర్పేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, సిద్దాల లావణ్య బీరప్ప, సిద్దాల అంజయ్య, సునీత బాలరాజ్, దీపులాల్ చౌహన్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దయానంద్ ముదిరాజ్, మీర్పేట్ 2వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ మన్సురాబాద్ అర్జున్, అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బైగల సహదేవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జంగయ్య, కందాల విక్రమ్ రావు, దండు యాదయ్య, మనసురాబాద్ బిక్షపతి, బైగల్ల మధుసూదన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# ఆ పార్టీలు దళిత వ్యతిరేకం

## రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ :ఏప్రిల్ 15: ప్రజా కలం ప్రతినిధి
భారతదేశంలో అందరికీ సమానత్వం కల్పించేందుకు కృషి చేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలువురు కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బోయిన్పల్లి లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అందరూ బాగుండాలి, ప్రతి ఒక్కరికి ఫలాలు దక్కాలని రాజ్యాంగాన్ని రచించి దేశానికి అంకితం చేశారని గుర్తు చేశారు. దేశ అభివృద్ధికి రాజ్యాంగం దిక్సూచిగా ఉండేందుకు ఆయన కృషిచేసి మూడేళ్ల పాటు రాజ్యాంగాన్ని రచించి అందించిన ఘనత ఆయనకే దక్కిందని గుర్తు చేశారు.

కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన, దేశం కోసం సమాజం కోసం పనిచేశారని కొనియాడారు. మరోవైపు తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని చదివి సమాజంలో ఉన్న వివక్షను తొలగించేందుకు జీవితాన్ని పణంగా పెట్టారని తెలిపారు. ఆయన చేసిన కృషిని ప్రపంచ దేశాలు సైతం గుర్తించి గౌరవిస్తుంటే భారతదేశంలో ఉన్న కొందరు మాత్రం వ్యతిరేకిస్తూ తమదైన శైలిలో రాజ్యాంగాన్ని మారుస్తామని వాదనలు తెరిమీదికి తీసుకొస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు.

తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన గత ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులు, కేంద్రంలో అధికారం చలాయిస్తున్న బిజెపి ఈ కుట్రలకు పన్నుతోందని వెల్లడించారు. ఈ రెండు పార్టీలు దళితులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. మానవత్వం సమానత్వం అనే నినాదంతో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలి అనే ఆకాంక్షతో రాజ్యాంగాన్ని పొందుపరిచి దేశానికి అంకితం చేసి దేశ అభివృద్ధికి పునాదులు వేసిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి దక్కిందని ఈ సందర్భంగా వెల్లడించారు. ఆయన చేసిన కృషిని గుర్తించిన పలు దేశాలు ఆయనకు ప్రత్యేక స్థానమును కల్పించి గౌరవిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంగ్లాండ్ లో ఆయన అభ్యాసం కళాశాల ఆయన నివాసం ఉన్న గదిని సైతం ఆయన కోసం ప్రత్యేకంగా కేటాయించి,స్థానిక ప్రజల సందర్శన కోసం ఆయన విజ్ఞానాన్ని చాటి చెప్పేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్, జంపన ప్రతాప్, టింకుగౌడ్, ప్రభు గుప్తా, అజిత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగాళ్ళ ప్రశాంత్ మాదిగ, మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ, మహేశ్వర మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ

మహేశ్వరం, ఏప్రిల్ 14, (ప్రజా కలం)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో పరిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి జయంతి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహనీయుని స్మరించుకుంటూ వారి మాటల్లో వారి అమూల్యమైన ఉపన్యాసం..”ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు” అనడానికి నిదర్శనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయవాది, ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు, సంఘసంస్కర్త మరియు రాజ్యాంగ నిర్మాత డా: బాబా సాహెబ్ అంబేద్కర్ ..,ఈ సందర్భంగా ఆ మహనీయుని ఆశయాలను స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడుద్దాం. రాజ్యాంగాన్ని సంరక్షించుకుందాం. తాడిత పీడిత వర్గాలకు... బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలిచిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని కొనియాడారు..,.. అదేవిధంగా ప్రపంచ విజ్ఞాన శిఖరం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు 32 డిగ్రీలు కలిగి ఉన్నటువంటి ఏకైక మహెూన్నత విజ్ఞాన సర్వస్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగాళ్ళ ప్రశాంత్ మాదిగ, మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ మహేశ్వర మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ ,అర్జున్ మాదిగ , అశోక్ మాదిగ, భాస్కర్ మాదిగ, రమేష్ మాదిగ, ఆంజనేయులు మాదిగ, ఎర్ర రాజు మాదిగ, సుధాకర్ మాదిగ, తొంట రవి మాదిగ,ఎర్ర యాదగిరి మాదిగ,మహేంద్ర మాదిగ, కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా “ఘనంగా అంబేద్కర్ జయంతి” వేడుకలు













ఎల్లారెడ్డి ఏప్రిల్ 14 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆయా రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, అంబేద్కర్ సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉందని, బడుగు బలహీన వర్గాలు, దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు అంబేద్కర్ అన్నారు. స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న దేశంలోని అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాల, వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన అడుగుజాడల్లో నడిచి అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, యువజన సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన బీజేపీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి

బాలాపూర్, ఏప్రిల్ 14, (ప్రజా కలం)
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిలి సందర్భంగా మీరు పెట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తా వద్ద మరియు జిల్లెలగూడ, అంబేద్కర్ విగ్రహం వద్ద మరియు మీర్ పేట్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహాల వద్ద బీజెపి నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా అధ్యక్షుడు బిక్షపతి చారి మాట్లాడుతూ భారత రాజ్యాంగ సృష్టికర్త




అనగారి వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగం అంటే ఒక పుస్తకం కాదు అది మన బతుకులు మార్చే గ్రంథం. అంటూ ఎన్నో కష్టాలను అవమానాలను ఎదుర్కొని సమాజంలో అసమానతలను రూపుమాపి అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞాన జ్యోతులు వెలిగించి ఓటు అనే ఆయుధాన్ని మనకిచ్చి రిజర్వేషన్లను కల్పించి చదువుతోనే సమాజ మార్పు జరుగుతుందని యువతను మేల్కొలిపిన మహానుభావుడు...వారి చూపుడు వేలుతో జ్ఞానం వైపు దారి చూపెడుతూ మనందరికి స్వేచ్ఛా వాయువుని అందించిన మేధావి మనమంతా భారతీయులమని కుల మత జాతి వర్ణాలకు తావులేని భారతావనిలో నా ప్రజలు జీవించాలని కోరుకున్న గొప్ప తత్వవేత్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇవే మా నివాళులు ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్,కీసర గోవర్ధన్ రెడ్డి. జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్తంగి కరుణానిధి, కోడూరు సోమేశ్వర్ ,మాజీ కార్పొరేటర్లు. ఏ బీమ్ రాజ్, చేవ్వ శ్రవన్, కీసర కృష్ణారెడ్డి, లీలా రవి నాయక్, ఇంద్రావతి రవి నాయక్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్. వరికుప్పల బుచ్చి రాములు, దృసాన్ని తిరుపతిరెడ్డి, జిల్లా నాయకురాలు లత శ్రీ కసోజు అర్పిత, హరితా రెడ్డి,మల్లికార్జున్, విక్కీ సాగర్ రవికుమార్ గోలి శ్రీనివాస్ రెడ్డి జిల్లా నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సాధు వేణుగోపాల్ రెడ్డి, నగేష్, ప్రమోద్.భాస్కర్, పోలే రాజు యాదగిరి హనుమంతు వెంకటేష్. ప్రసాద్,బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు..

## గుమ్మడవెల్లి లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్

కందుకూరు, ఏప్రిల్ 14,(ప్రజా కలం)
బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు గుమ్మడవెల్లి బిజెపి నాయకులు కందుకూరు మండలం గుమ్మడవెల్లి గ్రామంలో బిజెపి బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మస్కు బాబు గుమ్మడవెల్లి బిజెపి బూతు అధ్యక్షులు నాగటి రాజు, తాళ్ల విష్ణు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఏ కుల మల్లేష్, పిఎస్సి డైరెక్టర్ గౌర వెంకటేష్, సీనియర్ నాయకులు ఆ మాట యాదగిరి, అర్చన తిరుపతయ్య, పూలమోని రమేష్, తొంటా కుమార్, రాహుల మార్కయ్య, గౌని మల్లేష్, ఏ కుల లింగం బూతు మల్లేష్, మహేష్ గౌడ్, మస్కు సత్తయ్య, తొంట సత్తయ్య నాగటి సత్తయ్య, నాగటి ప్రశాంత్, ఎంఆర్పిఎస్ నాయకులు గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ పద్మశాలి మహిళ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

### - అధ్యక్షురాలుగా నామ విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా తమ్మల లాస్య

ఎల్లారెడ్డి ఏప్రిల్ 14 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి నూతన మహిళ కార్యవర్గాన్ని సోమవారం పట్టణ అధ్యక్షుడు విద్యా రవికుమార్ నేత ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ మహిళా కమిటీ నూతన అధ్యక్షురాలిగా నామ విజయలక్ష్మి, ఉపాధ్యక్షులుగా మేతరి సుజాత, షేర్ల రూప, ప్రధాన కార్యదర్శిగా తమ్మల లాస్య, కోశాధికారిగా గూడ మానస,



కార్యదర్శులుగా తమ్మల గాయత్రి, కేవీ మాలతి, సామల లలిత, అందే మమత, సహాయ కార్యదర్శులుగా తాటిశెట్టి రజిత, మూడ కృష్ణవేణి, పద్మ పద్మావతి, సామల వనజ, ఆడిటర్ గా కోడదారి రాజ్యలక్ష్మి, న్యాయ సలహాదారులుగా పద్మ సౌజన్య, ముఖ్య సలహాదారులుగా గూడ రాజేశ్వరి, డైరెక్టర్లుగా సామల సవిత, దేశపతి హేమలత, పద్మ లక్ష్మి, గోస్కె లావణ్య, గోస్కె సుజాత, గడ్డం నిఖిత, విద్య పావని, పద్మ మధుమిత, నామ పావని, చిలువేరి స్వప్న, నాగుల వరలక్ష్మి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ కాశీరాం నేత, ఉపాధ్యక్షులు షేర్ల సోమేశ్వర్ నేత, కోశాధికారి కూడా రామకృష్ణ నేత, కార్యదర్శి తాడిశెట్టి శ్రీనివాస్ నేత, పాండి పెద్ద మనుషులు దేవసాని పోశెట్టి నేత, షేర్ల రాజు నేత, చెన్న విశ్వనాథం నేత, గోష్కె హనుమంతు నేత పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ జయంతి సమానత్వ దినోత్సవం

### మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్మిక నాయకులు వి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్ ఏప్రిల్ 14 (ప్రజా కలం ప్రతినిధి)
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి భారతదేశంలో సమానత్వ దినోత్సవం అని మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,కార్మిక నాయకులు వి శ్రీనివాస్ రెడ్డి



తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గం లోని రాంనగర్ గుండు,హిందీ మహా విద్యాలయం, నాగమయ్యకుంట, అంబేద్కర్ నగర్,పోల్ బాగ్,యువజ్యోతి అసోసియేషన్,వివిధ కాలనీలలో బస్తీలలో వివిధ కమిటీల వారు నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమానత్వ భావంతో మానవజాతి ఉండాలని భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహా నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. ప్రపంచ మేధావి అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడ్డ మహానేత అన్నారు. ఈ కార్యక్రమాలలో నేత శ్రీనివాస్,కాల్వ గోపి,సిరిగిరి శ్యామ్,రమేష్,కార్తిక్ యాదవ్,మధు,శివ,టక్కరి శ్రీనుఆకారం శ్రీను,వెంకట్, అమిత్,సాయి,సోను తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

## అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయులు. వారి పేరు చిరస్థాయిగా నిలిపేందుకు గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సెక్రటేరియట్‌కు ఆయన బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టారు. ప్రపంచంలోనే అతి పెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించారు. కానీ, నేటి ప్రభుత్వం గేట్లు మూసి ప్రజలకు దర్శనాన్ని నిరాకరించింది. నిన్న ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నేతలు ప్రశ్నించగానే గేట్లు తెరచడం జరిగింది. ఇది అత్యంత దురదృష్టకరం. ఈ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే దిశగా పనిచేయాలని, బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరుతున్నాను," అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల బీరప్ప, అరకల భూపాల్ రెడ్డి, అనిల్ యాదవ్, దీప్లాల్ చౌహాన్ రామిడి రామిరెడ్డి,, మదారి రమేష్, విజయ్ , జోజి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి పలువురు నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలి


## హర్యాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ

హైదరాబాద్,ఏప్రిల్ 14(ప్రజా కలం ప్రతినిధి)

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని హర్యాణా గవర్నర్ బండారు



దత్తాత్రేయ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134జయంతిని పురస్కరించి సోమవారం కవాడిగూడ డివిజన్ లోని రోటరీ కాలనీలో విబి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను హర్యాణా గవర్నర్ బండారుదత్తాత్రేయ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి,ఎంపి డాక్టర్ కె లక్ష్మణ్,కవాడిగూడ కార్పొరేటర్ జి రచనశ్రీ,విబి ఫౌండేషన్ చైర్మన్,తెలంగాణ బీజేపీ అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మిలతో కలిసి



ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధళితులు, వెనుకబడిన బలహీన వర్గాల హక్కుల సాధనకోసం ఎనలేని కృషి చేసిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన అందించిన రాజ్యాంగం వల్లే బడుగు బలహీన వర్గాలు దళిలుతు రాజ్యాంగబద్ధంగా హక్కులు సాదించి అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.వారి ఆశయ సాధన కోసం నేటియువత పాటుపడాలని సూచించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ పావని,మాజీ కార్పొరేటర్ టీ రవీందర్,మహంకాళి జిల్లా పార్టీ అధ్యక్షుడు భరత్ గౌడ్, బీజేపీ నేతల జి. వెంకటేష్, పరిమళ్కుమార్,డివిజన్ బీజేపీ అధ్యక్ష కార్యదర్శులు ప్రబాకర్,బీజేపీ నేతలుస్థానిక బస్తీ అధ్యక్షుడు బండారు యాదగిరి,గంటశ్రీనివాస్, పరశురాం,బొల్లరమేష్, అనిల్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా అరుణ్ జ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



మల్కాజిగిరి,ఏప్రిల్ 14(ప్రజా కలం ప్రతి నిధి)

వినాయక్ నగర్ అరుణ్ జ్యోతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,ఎం జె ఎఫ్, ఆర్టీసీ కార్మికుల ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, పలువురు జర్నలిస్టులు హాజరై,కమిటీ వారితో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వినాయక నగర్ లో అరుణ్ జ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఎన్నో సంవత్సరాల నుంచి బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జయంతులు, వర్ధంతిలు ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ వారిని అభినందిస్తున్నామని నిబద్ధతతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. మహనీయుల ఆశయాల కోసం మనందరం నడుము కట్టి ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బాల్ నరసింహ,కార్యదర్శి సాయి, నాయకులు పి పోచయ్య, జై నరసింహ,జి పోచయ్య, తులసి సురేష్,ఎం జె ఎఫ్ నాయకులు మనోహర్, ప్రభాకర్,జ్యోతి కుమార్, జర్నలిస్టులు సుధాకర్,కృష్ణమూర్తి, ప్రభాకర్,రణధీర్,బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వి దేశానికి ఎనలేని సేవలు

## ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, ఎం జె ఎఫ్,ఆర్ టి సి కార్మికుల ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ




మల్కాజిగిరి,ఏప్రిల్ 14,(ప్రజా కలం ప్రతినిధి)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వి దేశానికి ఎనలేని సేవలు చేశారని వారి సేవలు వెలకట్టలేనివని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,ఎం జె ఎఫ్,ఆర్ టి సి కార్మికుల ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ అన్నారు.మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఆనంద్ బాగ్,చింతల్ బస్తిలోని అంబేద్కర్ విగ్రహానికి, వినాయక్ నగర్ అరుణ్ జ్యోతి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ జయంతి వేడుకలలో,నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి వేడుకలలో మాదిగ జర్నలిస్టు ఫోరం,వికలాంగుల హక్కుల పోరాట సమితి,మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్, ఎమ్మార్పీఎస్ తదితర పార్టీల నాయకులతో కలిసి అంబేద్కర్ కు నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతనే కాకుండా దేశానికి ఎనలేని సేవలు చేశారని కార్మికుల కోసం మహిళల కోసం చట్టాలను రూపొందించడంలో వారి పాత్ర మరువలేనిదన్నారు. వారు అందించిన రిజర్వేషన్లను(ఎస్సీ వర్గీకరణ) తెలంగాణ రాష్ట్రంలో నేటి నుంచి అమల్లోకి తేవడం ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితమని చెప్పారు.

మహనీయుల ఆశయ సాధనలో మనమందరం భాగస్వామ్యం కావాలని ముఖ్యంగా యువత వారి మార్గదర్శకాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్ట ఫోరం నాయకులు మనోహర్,రమేష్,కుమార్, నరేష్,ప్రభాకర్,వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వినయ్,హైకోర్టు అడ్వకేట్ సెవెన్ రా ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తి కుమార్,ఎం ఈ ఎఫ్ నాయకులు హరికృష్ణ, రణధీర్ పలువురు ప్రజాసంఘాల నాయకులు,సామాజికవేతలు,పలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపేటలో ఫ్లెక్సీ వివాదం

- అంబేద్కర్ యువజన సంఘం నేతలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మాజీ ఎమ్మెల్యే సురేందర్, ఎమ్మెల్సీ కవితల ఫోటో ఉండడం పట్ల అభ్యంతరం....
- ఫ్లెక్సీ తొలగించాలంటూ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు
- ఫ్లెక్సీ తొలగింపు సందర్భంలో తీవ్ర ఉద్రిక్తత
- పోలీసులకు, అంబేద్కర్ వాదులకు మధ్య తోపులాట
- ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ తీరుపై అంబేద్కర్ వాదుల ఆగ్రహం....
- సిఐని సస్పెండ్ చేయాలంటూ కామారెడ్డి- లింగంపేట ప్రధాన రహదారిపై మాజీ ఎమ్మెల్యే సురేందర్, అంబేద్కర్ వాదుల ధర్నా, రాస్తారోకో





ఎల్లారెడ్డి (లింగంపేట) ఏప్రిల్ 14 ప్రజా కలం ప్రతినిధి : కామారెడ్డి జిల్లాలోని లింగంపేట్ మండల కేంద్రంలో సోమవారం ఫ్లెక్సీ వివాదం చోటు చేసుకుంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మాజీ ఎమ్మెల్యే సురేందర్, ఎమ్మెల్సీ కవిత ఫోటోలు ఉన్నాయి. దీంతో సదరు ఫ్లెక్సీ తొలగించాలని లింగంపేట గ్రామ పంచాయతీ సెక్రెటరీకి ఫిర్యాదు వచ్చింది. అనంతరం ఫ్లెక్సీ తొలగించడం తో వివాదం రాజుకుంది. ఫ్లెక్సీ తొలగింపు సమయంలో ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ తమపై దురుసుగా ప్రవర్తించాడని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఆందోళన చేశారు. దీంతో కామారెడ్డి- లింగంపేట ప్రధాన రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అక్కడికి చేరుకొని రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసుల తీరు పై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు ధర్నా చేస్తున్న వారికి నచ్చజెప్పి, సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకుందామని ఒప్పించారు.

లింగంపేట ఘటన పై ఎక్స్ వేదికగా స్పందించిన ఎమ్మెల్సీ కవిత...

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండల కేంద్రంలో సోమవారం జరిగిన సంఘటనపై ఎమ్మెల్సీ కవిత ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలులో ఉందా లేక సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత రూల్ లో ఉందని ప్రశ్నించారు. పోలీసులు ప్రజా సేవకులుగా వివరించడం లేదని దళిత యువకులతో అవమానకరంగా ప్రవర్తించారంటూ ఆమె మండిపడ్డారు. తక్షణమే సంఘటనకు కారకులైన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

అంతేగాక వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ప్రభుత్వం ఈ సంఘటనకు బాధ్యత వహిస్తూ వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

ఎల్లారెడ్డి పోలీసులు కాంగ్రెస్ తొత్తులుగా పనిచేస్తున్నారు...

– మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి పోలీసులు కాంగ్రెస్ పార్టీ తొత్తులుగా పనిచేస్తున్నారని బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఘాటుగా విమర్శించారు. లింగంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ జన్మదినం రోజున దళిత నేత, అంబేద్కర్ వాది, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు పై పోలీసులు జరిపిన దాడి సిగ్గుచేటని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు వత్తాసుగా పోలీసులు పని చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము కూడా ఐదేళ్లపాటు అధికారంలో ఉన్నామని, కానీ ఏ ఒక్క పార్టీ ప్రతిపక్ష నాయకులను గాని కార్యకర్తలను గాని ఇబ్బంది పెట్టలేదని గుర్తు చేశారు. తక్షణమే ఈ ఘటనకు కారకులైన పోలీసులను సస్పెండ్ చేయాలని, సాయిలుతో పాటు అంబేద్కర్ సమాజానికి పోలీసులు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు ప్రజలకు రక్షణగా ఉంటూ పని చేయాలే తప్ప ఒక పార్టీకి కొమ్ము కాస్తూ పనిచేయకూడదని ఆయన హితవు పలికారు.








Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

## ఫోర్త్ సిటీకి అంబేద్కర్ స్మార్ట్ సిటీగా నామకరణం చేయాలి

మల్కాజిగిరి,ఏప్రిల్14(ప్రజా కలం ప్రతి నిధి)

రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం చేస్తున్న ఫోర్త్ సిటీ నిర్మాణానికి అంబేద్కర్ సిటీగా నామకరణం చేయాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు కొంగరి శంకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్



కళాశాల ఆవరణలో మాదిగ స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడు బొర్ర శాంతికుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న,ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ రూపకర్త ,బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన సూర్యుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలోని అసమానతలపై యుద్ధం చేసిన యోధుడు అన్నారు. అక్షరమే ఆయుధంగా మలుచుకోమని స్ఫూర్తినిచ్చిన స్ఫూర్తి ప్రదాత అని తెలిపారు.ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఆర్ట్స్ కళాశాల నుండి ట్యాంక్ బండ్ లో గల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ యూనియన్ విద్యార్థి నాయకులు మరియు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలి

మల్కాజిగిరి, ఏప్రిల్14(ప్రజా కలం ప్రతినిధి):

భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా నాచారం డివిజన్ బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్ అధ్యక్షతన,అభియాన్ కన్వినర్ రాగిరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవినాయక్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ ఎంతో కృషి చేశాడన్నారు. రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని,ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వై సత్యనారాయణ రావు,జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు కాటిపల్లి రవీందర్ రెడ్డి,మల్కా ప్రకాష్,రవికాంత్ చంద్రమౌళి, పాదం వెంకటేష్,గోపి,ప్రతాప్ రెడ్డి,అభిషేక్ గౌడ్, ఉదయ్ కిరణ్ రెడ్డి,ఓ వి గౌడ్,శ్రీధర్ రెడ్డి,బాలు, నవీన్ రెడ్డి, మంజు వాని,పార్వతి,నవీన్ గౌడ్,సాయి గౌడ్,ఆనంద్ గుప్తా, సురేందర్, శేఖర్, కృష్ణ గౌడ్,వెంకటేష్,వెంకటేశ్వర్లు, కౌశిక్,నవీన్ చింటూ,చారీ, బాలరాజ్ శ్రీనివాస్ యాదవ్, చింటూ తదితరులు పాల్గొన్నారు

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి డా బి ఆర్ అంబేద్కర్ - రోజా దేవి

కూకట్ పల్లి, ఏప్రిల్ 14, ప్రజా కలం ప్రతినిధి:

భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల హక్కుల కోసం, ఆధునిక భారతదేశం కోసం అలుపెరగని పోరాటం చేసిన ఆర్థికవేత్త, రాజకీయవేత,




భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షా పుల్లర్స్ కాలనీలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. అనంతరం రోజా దేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసినటువంటి మహానీయుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని, వారు రచించినటువంటి భారత రాజ్యాంగంలోనీ ఆర్టికల్ 3 వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 125 అడుగుల విగ్రహాన్ని స్థాపించి, అలాగే నూతనంగా నిర్మించినటువంటి రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం వల్ల వారికి తగిన గౌరవం ఇచ్చారని, కానీ ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం కనీసం ఆ విగ్రహానికి పూలమాల వేసిన పాపాన పోలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, గిరిబాబు, ఆంజనేయులు, కృష్ణ, ప్రవీణ్, సత్యనారాయణ, సోమయ్య, రామచందర్, మధు, కొండలరావు, వెంకన్న, రాజు,జగదీష్ గౌడ్, బాబు, వెంకన్న, రవీందర్, నరేష్, చంద్రయ్య, రాజు, వాసు, కె వి రావు, మోహన్ రావు, శ్రీను, నాగేష్, హరీష్, వినయ్, నవీన్, మాధవి రెడ్డి, రాధిక, రాధా, అవనిత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

### భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి అర్పించిన టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 14,(ప్రజా కలం)

మాసబ్ ట్యాంక్ లోని టియూఎఫ్ఐడిసి కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.హైద్రాబాద్ లకడికపూల్ లోని మాసబ్ ట్యాంక్ లో ఉన్న టియూఎఫ్ఐడిసి కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి పులామాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఫాల్గున్ కుమార్, రవి కిరణ్, చంద్రశేఖర్, పృథ్వి, రమేష్, రాము, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ సేవలు వెలకట్టలేనివి

### -ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర మాజీ మంత్రి సర్వే, శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి, ఏప్రిల్ 14, ప్రజా కలం ప్రతినిధి:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి వై జంక్షన్ వద్దగల అయన విగ్రహం వద్ద దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కేంద్రమంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ మాజీ సభ్యుడు సర్వే సత్యనారాయణ మరియు కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి లు హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటితరం యువత ఆచరణలో పెడితే, ప్రతి మానవుడు మహనీయుడిగా ఎదగవచ్చన్నారు. న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయవేత్త, సంఘ సంస్కర్తగా, భారత రాజ్యాంగ శిల్పిగా ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ జయంతి సందర్భంగా మనం చేసే నివాళి అంటే ఆయన కలలను నెరవేర్చే సంకల్పం తీసుకోవడమే అని పేర్కొన్నారు. సతీష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ దేవుడిలా ఉండే మనుషుల్లో ఓ మహాత్ముడన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వలనే నేడు దేశంలో ఒక వ్యవస్థ పని చేస్తోందన్నారు.

రాజ్యాంగాన్ని అడ్డగోలుగా విమర్శించడం సరికాదని, రాహుల్ గాంధీ పార్లమెంట్లో అంబేద్కర్ గురించి మాట్లాడినప్పుడు, బీజేపీ నేత అమిత్ షా అంబేద్కర్ పేరు ప్రస్తావించకుండా రాముడి పేరుతో మతపరంగా వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. మతాలను సమానంగా గౌరవించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే నని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి సంజీవరావు, విట్టల్ రెడ్డి, తమ్మినేని ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఫణీంద్ర కుమార్, రాజశేఖర్ రెడ్డి, దళిత ఐక్య వేదిక సభ్యులు ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల సత్యనారాయణ, వి బాబ్జి, దేవసహాయం, రేష్మ నాయుడు, పొడుగు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలి

### రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 14.

దేశంలో స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ప్రజలందరికీ సమానంగా దక్కాలని సామాజిక సాంస్కృతిక విప్లవం ద్వారానే అది సాధ్యమవుతుందని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. సోమవారం రాయపోల్ మండలం ఆరేపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ 134వ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబెద్కర్ దేశంలో అంటరానితనం అణిచివేత దోపిడీ సాంఘిక దురాచారాలపై పోరాడిన మహానీయుడు అన్నారు. మనుధర్మశాస్త్రం ప్రకారం నిచ్చెనమెట్ల వ్యవస్థ కొనసాగుతుండదని రాజ్యాంగం ద్వారా ఆ వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించి సమ సమాజం నిర్మించాలని లక్ష్యంతో కుల, మత వర్గ భేదం లేకుండా భారత పౌరులందరికీ సమాన హక్కులు చట్టాలు కల్పించారు. అంబెద్కర్ అంటే కొన్ని వర్గాలకు పరిమితం చేశారని కార్మికులు, కర్షకులు, శ్రామికులు, ఉద్యోగులు, రైతులు ముఖ్యంగా మహిళలు సబ్బండ వర్గాల కోసం పోరాడిన ఘనత అంబేద్కర్ అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ఎందుకు కూడా బిల్ ప్రవేశపెట్టి అది చట్ట రూపం దాల్చకపోతే మహిళలకే న్యాయం చేయలేని నేను దేశానికి ఏం న్యాయం చేయగలనని తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశాడు. పాలకులుగా సరైన నాయకులను ఎన్నుకోవడానికి వయోజనులైన భారత పౌరులందరికీ ఓటు హక్కును కల్పించింది అంబెద్కర్ అన్నారు. మనువాద బ్రాహ్మణీయ వ్యవస్థలో దివంగత ప్రధాని ఇందిరాగాంధీని విధవరాలు అని అవమానించి భువనేశ్వర్ లోని పూరి జగన్నాథ్ ఆలయ ప్రవేశాన్ని అడ్డుకుంటే నాకు ఆలయ ప్రవేశం చేసి అర్హత లేకపోయినా అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా ఈ దేశాన్ని పరిపాలించే అధికారాన్ని కల్పించారని, మహిళలకు కూడా పురుషులతో పాటు సమానంగా రిజర్వేషన్ కల్పించింది అంబేద్కర్ అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్, తన కుమారుడు శాంబాజీ మహారాజ్ లను అవమానపరిచి హత్య చేసింది బ్రాహ్మణీయ వ్యవస్థ అన్నారు. కాలం జ్ఞానం డబ్బులు సమాజ మార్పు కోసం తమ వంతు బాధ్యతగా అంబేద్కర్ ఆశయాలను పాటించాలన్నారు. జయంతి వర్ధంతులకు పూలమాలలు వేసి నివాళులర్పించడమే కాదు మహనీయుల బాటలో నడుస్తూ వారి ఆశయాలను ఆచరించినప్పుడే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఉల్లి హరిబాబు, ఉపాధ్యక్షులు ఇంద్ర లక్ష్మణ్, నారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బాకీ మల్లేశం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పోమైన రాజు, అరె సంఘం నాయకులు కృష్ణయ్యగారి బాలరావు, మాజీ ఎంపిటిసి జానకిరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ దుర్గం జానకి గౌడ్, మాజీ సర్పంచ్ తుప్పతి యాదయ్య, మాజీ అధ్యక్షులు నర్సింలు, మండల నాయకులు దాతర్ పల్లి భాస్కర్, మాజీ అధ్యక్షులు పరశురాములు, తోకల రామకృష్ణ, ఉల్లి బిక్షపతి, మాల సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం-ఆంక్షరెడ్డి

గజ్వేల్:14 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రాంగణంలో మొక్కలు నాటిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు,

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు,ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ నాయకులు నమీర్, గుంటుకు శ్రీనివాస్,అజార్, నాగరాజు నేత, సుఖేందర్ రెడ్డి,జకీర్, అరుణ్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు



## ఉగాది పురస్కారాన్ని అందుకున్న గిలకత్తుల శ్రీనివాస్

### సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఎన్ వి రమణ చేతులమీదుగా అవార్డుల స్వీకరణ

ఎల్బీ.నగర్,ఏప్రిల్ 14(ప్రజా కలం):

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ఉత్తమ జర్నలిస్టుల అవార్డులు 2024 - 2025 ప్రధానం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు 48 వ మాజీ చీఫ్ జస్టిస్ ఎన్ వి రమణ హాజరైనారు. ఈ సందర్భంగా ఎన్ వి రమణ మాట్లాడుతూ ఒకప్పుడు నేను కూడా పత్రికా విలేకరిగా పని చేశాను, తాను జర్నలిస్టుగా పనిచేసిన రోజులను వారు నెమరు వేసుకున్నారు. విలువలతో కూడిన పాత్రికేయులకు సమాజంలో ఎప్పటికీ గౌరవం ఉంటుందని వారు అన్నారు. పాత్రికేయ రంగంలో ఉన్న అపోహలను తొలగించవలసిన అవసరం మన అందరి పైన ఉందని వారు గుర్తు చేశారు. నిజాలను నిక్కచ్చిగా, నిర్భయంగా రాయగలిగినప్పుడే పాత్రికేయులకు సమాజంలో ఒక మంచి గుర్తింపు లభిస్తుందని వారు తెలియజేశారు. వివిధ రంగాలలో ఉగాది ఉత్తమ అవార్డును అందుకున్న పాత్రికేయ మిత్రులందరికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉగాది అవార్డును అందుకున్న గిలకత్తుల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో ఉత్తమ జర్నలిస్టులుగా గుర్తించి అవార్డులను ఎంపిక చేసిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకుల కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డుతో పత్రికా రంగంలో ఎంతో ఉత్సాహంగా పనిచేయడానికి ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. గిలకత్తుల శ్రీనివాస్ ను మెమెంటో, ప్రశంసా పత్రం, రూ. 5000/- నగదు బహుమతి, శాలువాతో సత్కరించారు. అవార్డు అందుకున్న శ్రీనివాసును, గడ్డం సత్యనారాయణ, బంధువులు, మిత్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుతరావు, నిజాం బాబా, శ్యాముల్ రెడ్డి, సురేష్, శిల్పా ప్రియాంక, ఆనం చిన్న, తెలుగు జర్నలిస్టుల సంఘం తెలంగాణ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్, సుబ్బారావు, రామారావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత కేసు నమోదు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 14 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని పోసానిపల్లి వాగులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న





రెండు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మార్గం రాంజీ, అడవి లింగాల గ్రామానికి చెందిన ఆదిల్ ఈనెల 13 అర్ధరాత్రి 12 గంటల తర్వాత పోసాని పల్లి గ్రామ శివారులో గల వాగు నుండి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో తరలిస్తున్నారనే సమాచారం మేరకు మార్గమధ్యలో అడవి లింగాల గేటు వద్ద పోలీసు సిబ్బంది కాపలా ఉండి ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ తరలించామన్నారు. అనంతరం ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి, ఇసుక తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## రైతులు అధైర్యపడొద్దు

### కొనుగోలు కేంద్రాలను రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలి

### రాయపోల్ ఏపిఎం ఆస కిషన్.

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 14.

రైతులు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధరను పొందాలని రాయపోల్ ఏపీఎం ఆస కిషన్ అన్నారు. సోమవారం రాయపోల్ మండలం మంతూర్, రాయపోల్, రామారం, గొల్లపల్లి, టెంకంపేటతో పాటు పలు గ్రామలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



రైతులను ఆదుకోవడం కోసం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొను గోలు చేస్తుందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు దళారులను నమ్మి తక్కువ ధరకు దాన్యం విక్రయించి మోసపోవద్దని, ఐకేపీ, పిఎసిఎస్ ఆధ్వర్యంలో గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగు తుందని రైతులు అందరు ఆయా కేంద్రాల్లోహౌధాన్యం విక్రయించాలన్నారు. మండల పరిధిలో మొత్తం 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం యాసంగి కాలంలో పండించిన వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని అన్నదాతలు అధైర్య పడవద్దన్నారు. రైతులు పంటను కోసిన వెంటనే తమ పొలాల వద్దనే ఆరాపెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. అధికారులు ధాన్యం తూకం వేసేటప్పుడు ఒక బస్తాకు 41 కిలోలు మాత్రమే కొనుగోలు చేయాలి. అధికంగా తూకం వేసినట్లు తమ దృష్టికి వస్తే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2,320/- రూపాయలు, బి గ్రేడ్ వరి ధాన్యానికి 2,300/- రూపాయల మద్దతు ధరను కేటాయించి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు అధైర్యపడవద్దు పండించిన పూర్తిగా ధాన్యాన్ని కొనుగోలు చేసేవరకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజేశ్వరరావు, కిష్టయ్య, ప్రవీణ్, రవీందర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, వివోఏలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు, రైతులు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడలో ఘనంగా బాప్ ఆఫ్ షవర్మ షాప్ ప్రారంభం

నాగోల్,ఏప్రిల్ 14(ప్రజా కలం):

నాగోల్ బండ్లగూడలోని ఆనంద్ నగర్ చౌరస్తా దగ్గర లో నూతనంగా ఏర్పాటు చేసిన బాప్ ఆఫ్ షవర్మా షాపును నిర్వాహకులు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు సంప్రీత్ రెడ్డి మాట్లాడుతూ.. షవర్మాలలో పలు వెరైటీలు తమ వద్ద లభిస్తాయని తెలిపారు. ఇతర ప్రాంతాలతో పోలిస్తే తమ వద్ద అందుబాటు ధరలలో అన్ని ఐటమ్స్ లభిస్తాయన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. %వ% కార్యక్రమంలో బంధుమిత్రులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

గజ్వేల్: 14 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద సోమవారం ఆర్యవైశ్య నాయకుల



ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ, మానవసేవే మాధవసేవ అని ఆర్యవైశ్య సంఘం, ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బుక్క శ్రీనివాస్ రమాదేవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో పులిహోర పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు అయిత సత్యనారాయణ, తోట బిక్షపతి,శివకుమార్, గంగిశెట్టి వెంకటేశం, ఉమేష్, కైలాస ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడు మల్లారెడ్డి

గజ్వేల్:14 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడు అని గజ్వేల్ ఆత్మ కమిటీ




చైర్మన్ మల్లారెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గజ్వేల్ లో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించిన గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ ఆదర్శప్రాయుడు అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, అన్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా,కృష్ణ,రాజ లింగం గౌడ్, బుచ్చిరెడ్డి,జానీ,సాయిరాం, రాజ శేఖర్ రెడ్డి, రామ్ చంద్ర రెడ్డి, కొత్తపేట రాజమణి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

మల్కాజిగిరి,ఏప్రిల్14(ప్రజా కలం ప్రతి నిధి):

భారతదేశంలోని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నిలిచారని ఉప్పల్ నియోజకవర్గం ఎంఆర్పిఎస్ కోఆర్డినేటర్లు యాక స్వామి,ఏర్పుల నాగరాజులు కొనియాడారు. నాచారం లో సోమవారం అంబేద్కర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో సమ సమాజ నిర్మాణానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే స్ఫూర్తి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాచారం డివిజన్ అధ్యక్షుడు శ్రీ మూర్తి నాగరాజ్,ప్రధాన కార్యదర్శి వేర్పుల సతీష్, జమ్ముల మధు,నరేష్, అయ్యగారి శ్రీకాంత్,భార్గవ్ కుమార్,సురేష్,శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు



# రాయపోల్ మండల కేంద్రంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ జయంతి వేడుకలు



సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి ఏప్రిల్ 14.

బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక వర్గానికి ఒక జాతికి పరిమితమైన వ్యక్తి కాదని అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు అని భారతదేశంలో మనుషులందరూ సమానమేనని కుల, మత, జాతివర్గ భేదాలు లేని సమ సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని ఆయన ఆశయాలు ఆచరించినప్పుడే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు పుట్ట కరుణాకర్, బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రకాష్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో డా.బీఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అంటే కేవలం ఒక వర్గానికి పరిమితం చేయడం సిగ్గుచేటు. ఈ దేశ ప్రజల కోసం తన ప్రాణాలను కుటుంబాన్ని సైతం త్యాగం చేసి రాజ్యాంగాన్ని రచించడం జరిగింది. ఆయన రాసిన రాజ్యాంగమే ఈ దేశానికి మార్గదర్శకంగా దిశానిర్దేశం చేస్తూ భారత పరిపాలన కొనసాగుతుంది. మానవులకు హక్కులు చట్టాలను కల్పించి సమ సమాజ నిర్మాణం కోసం మానవులందరూ సమానమని, నిచ్చెన మెట్ల వ్యవస్థను తొలగించడానికి అహర్నిశలు కృషి చేశారు. దళితులను అంటరాని వారిగా చూసి ఊరికి దూరంగా వెలివేసి సాటి మనిషిని కూడా మనిషిలాగా చూడని అసమాన భారతదేశంలో ఎన్నో పోరాటాలు చేసి దళిత బహుజనులకు స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమానత్వం కల్పించారు. ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ గారిది. కుల, మత ధనిక, పేద తేడాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఓకే ఓటు ఒకే విలువ కల్పించడం ద్వారా నేడు అగ్రకుల నాయకులు కూడా దళితుల ఇంటికి వచ్చి ఓటు అడుకుంటున్నారు. అలాంటి మహనీయుడిని ప్రపంచ దేశాలు సముచిత స్థానం ఇచ్చి గుర్తిస్తే ఈ దేశంలో మాత్రం ఒక వర్గానికి పరిమితం చేయడం అగ్రకుల దురహంకారమన్నారు. దళిత బహుజనులు చైతన్యవంతమై రాజ్యాధికారం కోసం పోరాడాలి. రాజ్యాధికారంలోకి రానీ జాతి అంతరించిపోతుందని అంబేద్కర్ పేర్కొన్నారు. ఓటును అమ్ముకో కూడదని సరైన నాయకుడు ఎన్నుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్ దళిత బహుజన సంఘాల నాయకులు గౌరీగారి పరశురాములు, రాములు, స్వామి, సతీష్, రజనీకాంత్, బాలకృష్ణ, లింగం, నవీన్, ప్రశాంత్, శేఖర్, ఎల్లయ్య, వెంకట్ గౌడ్, నీల స్వామి, వెంకట్ గౌడ్, టెంకంపేట నర్సింలు, మల్లేశం, నందు, మధు, విష్ణు, రవి, బండ్ల స్వామి, చంద్రం, యాదగిరి, వంశీ, సాయికుమార్, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి చేయూత



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 14.

కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందిన కొమ్మాయిపల్లి రామస్వామి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు. తన పదవ తరగతి మిత్ర బృందం 2002 - 2003 బ్యాచ్ చెందిన స్నేహితులు సోమవారం వారి వారి కుటుంబాన్ని పరామర్శించి, 19500/- వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారి స్నేహితులు మాట్లాడుతూ చిన్నప్పటినుండి కలిసిమెలిసి ఉండి, ఒక మంచి మిత్రుని కోల్పోయామని మనసం చేసుకొని సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంజరి హనుమంతు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బక్కోళ్ల దుర్గయ్య, బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ గౌడ్, ఎలుక స్వామి, సీనియర్ జర్నలిస్ట్ మన్నె సురేష్, మన్నె గణేష్, బాలపోసి యాదగిరి, వంజరి సతీష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులను స్మరించుకుందాం.. అంబేద్కర్ బాటలో పయనిద్దాం.-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్



గజ్వేల్:14 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

మహనీయుల చరిత్ర తెలుసుకొని వారి పోరాట పటిమలను తెలుసుకుంటూ భవిష్యత్తును తిర్చిదిద్దుకొవాలని సొమవారం నాడు బాబాసాహెబ్ 134 వ జయంతి సందర్బంగా గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో అయన విగ్రహనికి పూలమాలవేసి ఘన నివాల్పరించారు. ఈ సమదర్బంగా పి.శంకర్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశ ప్రజలకు న్యాయం,స్వేచ్ఛ,సమానత్వం, సొదరబావం,ప్రజాస్వామ్య విలువలగల అత్యున్యతమైన రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనుబావుడన్నారు.రాజ్యాంగ విలువల పరిరక్షణకు ఎల్లప్పుడు కట్టుబడి సాధికరత సాదించుకొవలన్నారు. గత ఎన్నికలముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ ఎస్సి,ఎస్టి డిక్లరేషన్ లో ఇచ్చిన హమీలను అమలుచేయలన్నారు. దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయ అస్త్రాన్ని,సొంతింటి నిర్మణాన్ని,అసైన్డ్ భూలులను పట్టాలిస్తానన్న హమీలను అమలు చేయకపొవడం వలన దళితుల బతుకు ఎక్కడెసిన గొంగడి అక్కడే అనే మాదిరిగా మారిందన్నారు. బాబా సాహెబ్ దండలేసి దండంపెట్టి చేతులు దులుపుకుంటే సరిపొదు అయన ఆలోచన విధానాలను అమలుచేసి, అయన అశయాలను కొనసాగింవినప్పుడే నిజమైన నివాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,డిబిఎఫ్ నాయకులు పి నవీన్,జిల్లా నాయకులు మైసయ్య తదితరుపు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో అండగా సీఎంఆర్ఎఫ్


సిద్దిపేట జిల్లా ఏప్రిల్ 14 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన బంటు ఉదయశ్రీ కృష్ణలకు 54,000/- వేల రూపాయల చెక్కులను మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగిందని బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు రాజా గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందు, మహేష్, భాను, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి డిసి రాజును సస్పెండ్ చేయాలి

మల్కాజిగిరి,ఏప్రిల్ 14 (ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ రాజు చర్యలు తీసుకొని వెంటనే అతని సస్పెండ్ చేయాలని మల్కాజిగిరి సర్కిల్ దళిత సంఘాల నాయకులు అధికారులను డిమాండ్ చేశారు. మహానేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్లక్ష్యంగా అంబేద్కర్ విగ్రహానికి పెయింట్ కూడా ఏపించకుండా జయంతి వేడుకలలో కనీస నీటి వసతులను ఏర్పాటు చేయకుండా ప్రవర్తించిన మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ తెలిపారు. ఆనంద్ బాగ్ చౌరస్తాలో డిప్యూటీ కమిషనర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దళిత వ్యతిరేకిగా అభివర్ణించారు. ఎస్ సి ఆర్ పి సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో జయంతి వేడుకలను నిర్వహించుకుని ఆనంద్ బాగ్ వచ్చి చూస్తే కనీసం టెంటు లేదు,మంచినీటి ఏర్పాటు కూడా చేయలేదని దీనిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.




## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.

గజ్వేల్:14 ఏప్రిల్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

భారత రాజ్యాంగ నిర్మాత, దేశ భాగ్య విధాత, భారతరత్న, ప్రజల్లో సమతను, మమతను కాంక్షించి బడుగు బలహీనులకు రాజ్యాంగమై రక్షణనిచ్చిన దేశప్రజల ఆశాజ్యోతి. నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావ్ అదే జనం కోసం



జీవిస్తే జనంలో నిలిచిపోతావు అంటూ జాతిని చైతన్యపరిచిన భరతమాత ముద్దుబిడ్డ, ప్రపంచ మేధావి, అణగారిన వర్గాల్లో వేగుచుక్క, భారత రాజ్యాంగ రచయిత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల పార్టీ కార్యాలయం వద్ద జయంతి వేడుకలు నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి పూలమాల వేసి నివాళు లర్పించిన గజ్వేల్ బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బండారు మహేష్ జిల్లా నాయకులు పెండ్యాల శ్రీనివాస్ సుమతి ఐల మహేందర్ బారు అరవిందు మర్కంటి ఏగొండ పంజాల కుమార్ గౌడ్ లక్ష్మారెడ్డి ఆనంద సాయి గౌడ్ గడ్డమీద ప్రశాంతు రమేష్ మహిళా నాయకులు మంతూరి మమత మంతూరి సరిత భక్తమాల రెక్సీ గౌడ్ సూర్యారావు మధు శరత్ తదితరులు పాల్గొన్నరు..

# సామాజిక న్యాయ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఏప్రిల్ 14.

బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మార్చే హక్కు ఎవరికీ లేదని టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ఏ పార్టీలు అధికారంలో ఉన్న తూచ తప్పకుండా పాటించాలని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి దేశమంతా జరుపుకుంటుందని, ఇంత గొప్పగా దేశంలో ఎవరి జయంతి జరగదని



కొనియాడారు. ప్రపంచంలో ఇన్ని విగ్రహాలున్న నాయకుడు కూడా ఆయననే అని చెప్పారు. అంబేద్కర్ని కేవలం దళితులకు రిజర్వేషన్లు కల్పించిన నాయకుడని చిన్నగా చూపే ప్రయత్నం తప్పన్నారు. ఆయన ఈ దేశానికి ఎలాంటి ఆర్థిక వ్యవస్థ ఉండాలో చెప్పారు. 75 ఏళ్ల తర్వాత కూడా ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామిక వ్యవస్థగా మనం ఉన్నామంటే దానికి కారణం అంబేద్కరేనని వివరించారు. ఆయన కేవలం హక్కుల గురించి మాత్రమే కాదు ఆయన బ్రతుకులను స్పృశించారని అన్నారు. దేశ సంపద అందరి ఆకలి తీర్చాలని చెప్పారని, అయినా 77 ఏళ్లు అయిన పేదరికం పూర్తిగా పోలేదని, గొప్ప సామ్యవాదం రాలేదని, కులం, మతాలు పోలేదన్నారు. జయంతి అంటే దండలు వేయడం కాదని, ఆయన ఆలోచనలు అర్థం చేసుకొని, ఆ మహనీయుడు స్ఫూర్తిని కొనసాగిద్దామన్నారు. ఈ కార్యక్రమలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంపల్లి వినోద్, మాజీ సర్పంచ్ పంచమి స్వామి, మాజీ ఉపసర్పంచ్ అందె రాజిరెడ్డి, మాజీ సభ్యుడు పంచమి శ్రీకాంత్, నాయకులు రామస్వామి, సూరంపల్లి ప్రభాకర్, పంచమి కుమార్, ఎర్ర రాంబాబు, సూరంపల్లి విజయ్, పంచమి ప్రశాంత్, దుర్గ ప్రసాద్, భాను ప్రసాద్, అనిల్ కుమార్ తదితరులున్నారు.

## మల్కాజిగిరి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

మల్కాజిగిరి,ఏప్రిల్ 14 (ప్రజా కలం ప్రతినిధి)

భారతదేశ నవ నిర్మాణ జాతిపిత,విశ్వ జ్ఞాని,భారత రత్న,భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మల్కాజిగిరి



చింతల్ బస్తీలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జరిగిన జయంతి కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులతో పాటు స్థానిక వివిధ పార్టీ నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సంధిగారి నర్సింహారావు,శ్రీరామ్ ఉపేందర్,నీలం సతీష్,జర్నలిస్టు మనోహర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మురుగేశ్,జెసి వెంకన్న,చిన్న యాదవ్,బాబు పటేల్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.